హైదరాబాద్
31-7-2023
సంపుటి:08
సంచిక: 330
పేజీలు: 4
వెల: రూ.5/-

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

ఔటర్ చుట్టూ మెట్రో!

- నేటి కేబినెట్ భేటీలో చర్చించి ఆమోదించే అవకాశం
- మంత్రివర్గ భేటీకి మొత్తం 22 అంశాలతో కూడిన ఎజెండా ఖరారు!
- బీహెచ్ఈఎల్-లక్డీకాపూల్, నాగోల్-ఎల్బీనగర్ రెండో దశ విస్తరణ
- గవర్నర్ తిప్పిపంపిన 4 బిల్లులకు మార్పులు.. అసెంబ్లీలో ఆమోదం
- ప్రైవేటు ఆసుపత్రుల నియంత్రణ చట్టం రద్దు.. టిమ్స్ ఆసుపత్రుల కోసం కొత్త బిల్లు..
- బుద్వేల్ భూములు హెచ్ఎండీఏ ద్వారా
- వేలం తదితర అంశాలు కేబినెట్ ముందుకు..
- నేడు సీఎం కేసీఆర్ అధ్యక్షతన సమావేశం కానున్న మంత్రివర్గం

బీజేపీకి రాం రాం!

అసంతృప్త నేతల యోచన?..

అధిష్ఠానం వైఖరిలో మార్పుతో రాజకీయ భవితవ్యంపై బెంగ

వారు పార్టీని వీడతారని ప్రచారం..

జాబితాలో ఎ.చంద్రశేఖర్, యెన్నం, ఏనుగు రవీందర్‌రెడ్డి

జాతీయ నాయకత్వం సూచనలతో రాష్ట్ర పెద్దల బుజ్జగింపు..

అయినా పార్టీని వీడే బాటలోనే

హైదరాబాద్, జూలై 30 : తెలంగాణ కమల దళంలో అసంతృప్తి జ్వాలలు ఆరడంలేదు. అసమ్మతి స్వరాలు, అంతర్గత కుమ్ములాటలతో వార్తల్లో నిలిచిన బీజేపీ రాష్ట్ర శాఖలో పరిస్థితులు కాస్త సద్దుమణిగినట్లు పైకి కనిపిస్తున్నా.. లోలోపల లుకలుకలు ఇంకా అలాగే ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పట్ల బీజేపీ జాతీయ నాయకత్వం వైఖరిలో మార్పు రావడం, రాష్ట్ర పార్టీలో అనూహ్యంగా చేసిన మార్పులతో పలువురు సీనియర్లు సందిగ్ధంలో పడ్డారన్న ప్రచారం జరుగుతోంది. వారంతా రాజకీయ భవితవ్యం కోసం బీజేపీని వీడేందుకు సిద్ధమయ్యారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ జాబితాలో ఉన్నవారిలో తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డిని ఇప్పటికే సస్పెండ్ చేయగా, ఆయన కాంగ్రెస‌లో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. మాజీ ఎంపీ రవీంద్రనాయక్ కూడా అసంతృప్తితో ఉండగా.. పార్టీ పెద్దలు ఆయనను బుజ్జగించినట్లు సమాచారం. మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలుఏనుగు రవీందర్‌రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి తదితరులు పార్టీ మారతారంటూ ప్రచారం జరుగుతోంది. జాతీయ నాయకత్వం సూచన మేరకు వీరిని కూడా బుజ్జగించేందుకు రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలు ప్రయత్నిస్తున్నారు. చంద్రశేఖర్‌తో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్.. ఆయన ఇంటికి వెళ్లి నచ్చజెప్పారు. అయినా బీజేపీలో కొనసాగడానికి చంద్రశేఖర్ సుముఖంగా లేరని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.మరోవైపు ఈటలకు అత్యంత సన్నిహితుడిగా ఉన్న ఏనుగు రవీందర్‌రెడ్డి బీజేపీకి దూరంగా ఉండడం చర్చనీయాంశమైంది. ఈటలకు కూడా ఆయన కొద్ది రోజుల నుంచి దూరంగా ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది.

ప్రత్యామ్నాయం చూసుకోవ తప్పదు..

బీజేపీలో నెలకొన్న పరిస్థితులే తమకు పార్టీని వీడాలన్న ఆలోచన కలిగింపజేస్తున్నాయని పలువురు నేతలు బహిరంగంగానే

2లో

ఇస్రో మరో వాణిజ్య విజయం

పీఎస్ఎల్వీ సిరీస్‌లో 56వ సారి విజయకేతనం

23 నిమిషాల్లోనే పూర్తయిన ప్రయోగం

అంతరిక్ష వ్యర్థాలను తగ్గించే ప్రయోగం సక్సెస్

సూళ్లూరుపేట: పీఎస్ఎల్వీ సీ-56 ఉపగ్రహ వాహకనౌక ఆదివారం ఉదయం 6.31 గంటలకు విజయవంతంగా అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. దీంతో ఈ ఏడాదిలో ఇస్రో మూడో వాణిజ్య విజయాన్ని సొంతం చేసుకున్నట్లయింది. భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో), న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా తిరుపతి జిల్లా సతీస్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి దీనిని ప్రయోగించాయి. పీఎస్ఎల్వీ రాకెట్ సిరీస్‌లో చేపట్టిన 58 ప్రయోగాల్లో ఇది 56వ విజయం కావడం గమన్హాం. పీఎస్ఎల్వీ సీ-56 రాకెట్‌కు శనివారం ఉదయం 5.01 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించి 25.30 గంటల కౌంట్‌డౌన్ అనంతరం ఆదివారం ఉదయం 6.31 గంటలకు నింగిలోకి దూసుకెళ్లింది. నాలుగు దశల ప్రయాణాన్ని విజయవంతంగా సాగిస్తూ 23 నిమిషాల వ్యవధిలో (1,381 సెకన్లకు) సింగపూర్‌కు

2లో

నిప్పు ఆర్పకపోతే దేశానికే ముప్పు!

- మణిపూర్‌లో పరిస్థితులు దారుణం..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి
- ఇప్పటికైనా సంక్షోభాన్ని పరిష్కరించండి
- మణిపూర్ గవర్నర్‌కు విపక్ష ఎంపీల విజ్ఞప్తి
- రాష్ట్ర పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన 'ఇండియా' ఎంపీల బృందం

ఇంఫాల్, న్యూఢిల్లీ, జూలై 30: మణిపూర్ సంక్షోభాన్ని వీలైనంత త్వరలో పరిష్కరించకపోతే అది దేశ భద్రతకే ప్రమాదకరంగా పరిణమించవచ్చని విపక్ష కూటమి 'ఇండియా'కు చెందిన ఎంపీలు హెచ్చరించారు. సమస్య పరిష్కారం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రధాని మోదీ పూర్తి నిర్లక్ష్యాన్ని చూపుతున్నారని దుయ్యబట్టారు. మణిపూర్‌లో రెండు రోజుల పర్యటన పూర్తి చేసుకున్న ఎంపీల బృందం ఆదివారం తిరిగి ఢిల్లీకి చేరుకుంది. అనంతరం కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి విలేకర్లతో మాట్లాడుతూ, 'మణిపూర్ అంతటా ప్రజల్లో అనిశ్చితి, ఆందోళన, భయం వ్యాపించి ఉన్నాయి. వేలాదిమంది ప్రజలు తమ ఇళ్లకు దూరంగా భయంతో బతుకుతున్నారు. కుకీలు, మైతేయీల మధ్య అగాధాన్ని ఎలా పూడ్చగలమో తెలియదు. ఈ పరిస్థితిని పరిష్కరించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టటం లేదు' అని ఆందోళన

2లో

అమెరికా రక్షణ పరికరాల్లో చైనా మాల్‌వేర్!

అత్యవసర సమయాల్లో విద్యుత్, నీటి సరఫరాను అడ్డుకొనే అవకాశం

వాషింగ్టన్: ప్రపంచంలోనే అత్యంత బలమైన సైన్యం, ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థ ఉన్న అమెరికాను ఇప్పుడు చైనా మాల్‌వేర్ బెంబేలెత్తిస్తోంది. ఓ అజ్ఞాత మాల్‌వేర్‌ను తమ రక్షణ పరికరాల్లో చైనా ప్రవేశపెట్టిందని అమెరికా సైనికాధికారులు అనుమానిస్తున్నారు. ఈ విషయాన్ని అమెరికా కాంగ్రెస్ అధికారి ఒకరు నిర్ధారించారు.(తమ రక్షణ వ్యవస్థపై చైనా హ్యాకర్లు కన్నేశారని, రక్షణ శాఖ పరికరాల్లోకి ఓ కంప్యూటర్ కోడ్‌ను(మాల్‌వేర్) ప్రవేశపెట్టారని భావిస్తున్నారు. సైన్యానికి చెందిన నెట్‌వర్క్ కంట్రోలింగ్ పవర్ గ్రిడ్‌లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, సైనిక కేంద్రాలకు నీటిని సరఫరా చేసే వ్యవస్థల్లోకి

ఉద్యోగ యోగం ఎన్నడో..?

- ఉద్యోగ యోగం ఎన్నడో..?
- ఇంజనీరింగ్ ఫ్రెషర్స్ ఎదురుచూపులు
- ఈ ఏడాది ప్లేస్‌మెంట్లలో భారీ తగ్గుదల
- 30 వేల కొత్త ఐటీ ఉద్యోగాలకు బ్రేక్!
- ఎన్ఐటీ, ఐఐటీల్లోనూ తగ్గిన ప్యాకేజీలు
- తెలుగు రాష్ట్రాల్లో వేలాది విద్యార్థులకు నిరాశ

2లో

2లో

నేడు 'ఢిల్లీ బిల్లు'పై ఢీ

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం!

- బిల్లును అడ్డుకునే ఉద్దేశంలో ప్రతిపక్షాలు
- మిత్రులు గట్టెక్కిస్తారని బీజేపీ ఆశలు
- మణిపూర్‌పై ప్రధాని ప్రకటనకే విపక్షాల పట్టు
- అవిశ్వాస తీర్మానంపై చర్చకు తేదీ ఖరారు కూడా నేడే

సాంపాదకీయం

తెలుగు పలుకుకు బంగారు మురుగు

సుప్రసిద్ధ మలయాళ చిత్ర దర్శకుడు ఎం.టి.వాసుదేవన్ నాయర్, తొమ్మిదేళ్ళ విరామం తర్వాత, ఒక కథను చదివి ముచ్చటపడి 2000 సంవత్సరంలో 'ఒరు చెరి పుంజిరి' (ఒక చిరునవ్వు) అనే చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రం 2001 జాతీయ ఫిల్మ్ అవార్డులలో ఉత్తమ పర్యావరణ సంరక్షణ చిత్రంగా బహుమతి సంపాదించింది. కేరళ ప్రభుత్వం ఎం.టి.కి ఆ సంవత్సరం ఉత్తమ దర్శకుడి అవార్డు ఇచ్చింది. అంతకన్నా గొప్ప గౌరవమేమిటంటే ఆ చిత్రం పతాక సన్నివేశాలని 9వ తరగతి విద్యార్థుల మలయాళం టెక్స్ట్ బుక్‌లో పాఠ్యాంశంగా చేర్చారు. ఇంతకూ పర్యావరణ రక్షణకు పెద్దపీట వేసి ఎం.టి.కి అవార్డు తెచ్చిపెట్టిన ఆ చిత్రం మూల కథ, ఒక తెలుగుకథ. అప్పటికే ఇంట గెలిచిన ఆ తెలుగు కథ పరాయిభాషలో సినిమా రచ్చ కూడా గెలిచి చూపించిందన్న మాట. అదే కథను అంతకుముందునుంచే తెలుగులో సినిమాగా తీయాలని బహు ప్రయత్నాలు జరిగాయి. గుమ్మడి, బ్రహ్మానందం, ఎల్బీ శ్రీరాం వంటి ప్రముఖ నటులు ఆ చిత్రంలో నాయకపాత్ర ధరించాలని ఉవ్విళ్ళూరారు. చివరకు ప్రముఖ నటుడు తనికెళ్ళ భరణి దర్శ కత్వంలో వచ్చిన ఆ చిత్రం 2012 సంవత్సరం కాంస్య నందిని గెలుచుకోవటమే కాక ఆ చిత్రంలో ముఖ్యపాత్రధారులకు ప్రత్యేక జ్యూరీ అవార్డులను కూడా తెచ్చిపెట్టింది. ఈ కథ సినిమాలుగా రాకముందే అనేక రకాలుగా ప్రసిద్ధమయ్యింది. ఆ కథను మొదట చదివిన ప్రముఖ చిత్రకారుడు బాపు, అంత పెద్ద కథను తన స్వహస్తాలతో తిరగరాసి ప్రత్యేకంగా గౌరవించారు. ఆ కథ అచ్చులో రాకముందే బాపు గారి దస్తూరీలో అసంఖ్యాక అభిమానులను చేరింది. ఆ తరువాత రచన పత్రికలో బాపు చేతిరాతలోనే రెండు సార్లు ప్రచురించబడ్డ ఆ కథ, 1997లో ప్రచురించబడ్డ ఉత్తమ తెలుగు కథగా ఎంపికై, లో ప్రచు రించబడింది (కల్లూరి శ్యామల ఆంగ్లానువాదం). రచయిత మిగతా కథలతో పాటు ప్రచురించిన కథాసంకలనం ఎనిమిది ముద్రణలు పొందింది.

అమెరికా రక్షణ పరికరాల్లో చైనా మాల్‌వేర్!

(మొదటి పేజీ తరువాయి)

అత్యవసర సమయాల్లో విద్యుత్, నీటి సరఫరాను అడ్డుకొనే అవకాశం ఈ మాల్‌వేర్ రహస్యంగా చేరినట్లు అంచనా వేస్తున్నారు. దీనివల్ల అత్యవసర, సంక్షోభ సమయాల్లో సైన్యానికి అవసరమైన సరఫరాల్లో అంతరాయం కలిగించేందుకు ఆస్కారం ఉంటుంది. మాల్‌వేర్ వ్యవహారం తొలుత ఈ ఏడాది మే నెలలో బయటపడింది. గువామ్‌లో అమెరికా ఎయిర్ బేస్‌కు చెందిన టెలికమ్యూనికేషన్స్ వ్యవస్థల్లో అనుమానాస్పద కంప్యూటర్ కోడ్‌ను తాము గుర్తించినట్లు మైక్రోసాఫ్ట్ సంస్థ వెల్లడించింది. మరో కీలక ప్రాంతంలో ఉన్న కంప్యూటర్లలోనూ ఇది ఉన్నట్లు పేర్కొంది. ఓల్ట్ టైఫన్ అనే చైనా హ్యాకింగ్ సంస్థపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ పరికరాల్లో చైనా మాల్‌వేర్ అనేది నిజంగా టైంబాంబు లాంటిదేనని అమెరికా కాంగ్రెస్ అధికారి చెప్పారు. సైనిక స్థావరాలకు విద్యుత్, నీటి సరఫరాను, సమాచార మార్పిడిని హఠాత్తుగా నిలిపివేయడానికి ఈ మాల్‌వేర్‌ను ఉపయోగిస్తుంటారని చెప్పారు. దీనివల్ల సైన్యంలో పనివేగం తగ్గిపోతుందని అన్నారు. కేవలం అమెరికాలోనే కాదు, విదేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాల్లోని పరకరాల్లోకి చైనా హ్యాకర్లు మాల్‌వేర్‌ను పంపించినట్లు ప్రచారం సాగుతోంది.

నిప్పు ఆర్పకపోతే దేశానికే ముప్పు!

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ఢిల్లీకి బయల్దేరకముందు ఎంపీల బృందం ఇంఫాల్‌లో మణిపూర్ గవర్నర్ అనుసూయ ఉకెయ్‌ని కలిసింది. ఒక విజ్ఞాపనపత్రాన్ని ఆమెకు సమర్పించారు. బాధితులు తలదాచుకుంటున్న శిబిరాల్లో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని, కనీసం పిల్లల అవసరాలనైనా తీర్చాలని విజ్ఞాపనపత్రంలో ఎంపీలు పేర్కొన్నారు. హింసాకాండలో ఇరుపక్షాల బాధితులు ఎదుర్కొన్న అత్యంత దారుణమైన అనుభవాలను వింటుంటే తమ గుండె తరుక్కుపోయిందని తెలిపారు. రాష్ట్రంలో మూడునెలలుగా కొనసాగుతున్న సంక్షోభాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకపోగా, ఇంటర్నెట్‌పై నిషేధం విధించటంతో లేనిపోని పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయని, పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయన్నారు. గృహదహనాలు, కాల్పుల ఘటనలు నేటికీ కొనసాగుతున్నాయంటే శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు స్పష్టమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో తాము స్వయంగా చూసిన పరిస్థితులను, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలమైన తీరును పార్లమెంటులో ప్రస్తావిస్తామని ఎంపీలు తెలిపారు. జాతివైరంతో దూరమైన మైతేయీలు, కుకీలతో మాట్లాడి వారి మధ్య సయోధ్యను కుదర్చటానికి ఒక అఖిలపక్ష బృందం మణిపూర్‌కు వస్తే బాగుంటుందని గవర్నర్ తమకు సూచించారని, తాము కూడా అందుకు అంగీకరించామన్నారు.

ఉద్యోగ యోగం ఎన్నడో..?

(హైదరాబాద్: నిజామాబాద్‌కు చెందిన ప్రణవ్ హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సీఎసఈ చివరి సంవత్సరం పూర్తి చేశాడు. క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు కళాశాల పేరుగాంచడంతో భారీగా డొనేషన్ చెల్లించి మరీ ఈ కళాశాలలోనే చేరాడు. గతేడాది అక్కడ అంతంత మాత్రంగానే క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. ఈసారైనా ఆశించిన స్థాయిలో ప్లేస్‌మెంట్లు ఉంటాయనుకుంటే.. ఒక్క కంపెనీ అయినా కన్నెత్తి చూడలేదు. హనుమకొండకు చెందిన అపర్ణ.. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ప్రైవేటు మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సీఎసఈ పూర్తి చేసింది. క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు సంబంధించి కళాశాలకు మంచి పేరుండటంతో టాప్ బహుళజాతి కంపెనీలో ఉద్యోగం సంపాదించాలనుకుంది. ఏటా 20కి పైగా ఐటీ కంపెనీలు క్యాంప్‌సలో నియామకాలు చేపడుతుండగా.. ఈసారి చిన్నపాటి నాలుగైదు కంపెనీలు మాత్రమే వచ్చాయి. దీంతో ఆమె ఆశలు గల్లంతయ్యాయి. ఆఫ్ క్యాంపస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఉద్యోగ వేటలో ఒత్తిడి ఎదుర్కొంటోంది. ..వీరిద్దరే కాదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో వేలాది మంది విద్యార్థుల పరిస్థితీ ఇలాగే ఉంది. మంచి ఐటీ ఉద్యోగం, రూ.లక్షల ప్యాకేజీలపై గంపెడాశలతో ఉన్న వారిని ప్రస్తుతం నెలకొన్న పరిణామాలు తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయి. ఫలితంగా వారిపై ఒత్తిడి అంతకంతకూ పెరుగుతోంది.

నేడు 'ఢిల్లీ బిల్లు'పై ఢీ

న్యూఢిల్లీ, జూలై 3 పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లో మరింత గందరగోళం నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి. ఉద్యోగులపై ఢిల్లీ ప్రభుత్వానికి ఉన్న అధికారాలను తగ్గిస్తూ కేంద్రం జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో సోమవారం బిల్లు ప్రవేశపెట్టే అవకాశాలు ఉండడంతో తీవ్రమైన ప్రతిఘటన ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే తేదీని స్పీకర్ ఓం బిర్లా నిర్ణయించనున్నారు. ఈ తీర్మానం కూడా ఈవారంలోనే చర్చకు రావచ్చని తెలుస్తోంది. అవిశ్వాస తీర్మానం వీగిపోయిన వెంటనే పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడే అవకాశాలున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 'ఢిల్లీ బిల్లు'ను అడ్డుకోవడానికి ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' ప్రయత్నాలు చేస్తుండడంతో ఉభయ సభల్లో ఘర్షణాయుత వాతావరణం ఏర్పడనుంది. మణిపూర్ అల్లర్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉభయ సభల్లో ప్రకటన చేస్తే తప్ప కార్యకలాపాలన సజావుగా సాగనివ్వబోమని ఇప్పటికే ప్రతిపక్షాలు భీష్మించుదకున్నాయి. దాంతో ఈనెల 20 నుంచి ఒక్క రోజు కూడాసభ సాగలేదు. గందరగోళం మధ్యే ప్రభుత్వం పలు బిల్లులను ఆమోదింపజేసుకుంది. అందువల్ల ఢిల్లీ బిల్లును కూడా ఇదే తరహాలో పాస్ చేయించుకోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లోక్‌సభలో ప్రభుత్వానికి మెజారిటీ ఉండడంతో ఢిల్లీ బిల్లు ఆమోదం పొందడం సులభమే. రాజ్యసభలో మాత్రం కొంత కష్టపడాల్సి ఉంటుంది. రాజ్యసభ పూర్తి సంఖ్యాబలం 243 కాగా కొన్ని ఖాళీలు ఉండడంతో 238 మంది సభ్యులు మాత్రమే ప్రస్తుతం ఉన్నారు. బీఆర్ఎస్ ఈ బిల్లును వ్యతిరేకించినా ప్రతిపక్షాల సంఖ్యాబలం 108కు మించదని, అందువల్ల ఆమోదంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని రాజ్యసభ వర్గాలు అంచనా వేస్తున్నాయి.దరాజ్యసభలో బీజేపీకి 92 మంది సభ్యులు ఉండగా, ఎన్డీఏ కూటమి పక్షాన 105 మంది ఉన్నారు. అయిదుగురు నామినేటెడ్ సభ్యులు, ఇద్దరు స్వతంత్ర సభ్యుల మద్దతు తమకే ఉంటుందని బీజేపీ చెబుతోంది. ఆ లెక్కన 112 మంది సభ్యుల మద్దతు ఉన్నట్టు తేలుతున్నా బిల్లు ఆమోదం పొందడానికి సరిపోదు. అందువల్ల వైసీపీకి చెందిన 9 మంది సభ్యులు, బీజేడీకి చెందిన 9 మంది సభ్యులపై ప్రధానంగా ఆశలు పెట్టుకుంది. ఈ రెండు పార్టీల్లో వైసీపీ ఇప్పటికే ప్రభుత్వానికి మద్దతు ప్రకటించగా, బీజేడీ మాత్రం తన వైఖరిని స్పష్టం చేయలేదు. బిజేడీ పరోక్షంగా ఈ బిల్లుకు మద్దతు నీయవచ్చని భావిస్తున్నారు. అంతేకాక ఒక్కో సభ్యుడు ఉన్న బిఎసపి, టీడీపీ, జేడీఎసల మద్దతును కూడా ప్రభుత్వం ఆశిస్తోంది.

ఇస్రో మరో వాణిజ్య విజయం

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఏడు ఉపగ్రహాలను భూమికి 535 కిలోమీటర్లు ఎత్తులోని నియో ఆర్బిట్ (భూ సమీప కక్ష్య)లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. 352 కిలోలు బరువు కలిగిన డీఎస్-ఎస్ఏఆర్ (షార్ట్ ఫర్ సింథటిక్ ఆపార్చర్ రాడార్) అనే ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్, 23.58 కిలోల ఆర్కేడ్, 23 కేజీల బరువున్న వెలాక్స్-ఏఎం, 12.8 కిలోల ఓఆర్‌బీ-12 స్ట్రయిడర్, 3.84 కేజీల గలాసియా-2, 4.1 కేజీల స్కూబ్-11, 3.05 కేజీల బరువైన న్యూలయన్ అనే ఉపగ్రహాలను నియో ఆర్బిట్‌లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. షార్ నుంచి చేసిన 90వ ప్రయోగమిది.

అంతరిక్ష వ్యర్థాలను తొలగించే కొత్త ప్రయోగం

పీఎస్ఎల్‌వీ సీ-56 రాకెట్‌లోని నాలుగో దశ (పీఎస్-4)తో అంతరిక్షంలో పెరిగిపోతున్న వ్యర్థాలను తొలగించేందుకు సరికొత్త ప్రయోగం చేపట్టినట్లు ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. భూమికి 535 కిలోమీటర్లు ఎత్తులో ఉపగ్రహాలను ప్రవేశపెట్టిన తర్వాత పీఎస్%--%4 అక్కడ నుంచి 300 కిలోమీటర్ల స్థాయికి దిగివస్తుంది. ఈ ఎత్తులో ఉండటం వల్ల ఇది త్వరగానే భూ కక్ష్యలోకి ప్రవేశించి మండిపోతోంది. దీంతో అంతరిక్షంలో ఇలాంటి ప్రయోగాల తదుపరి చెత్త తగ్గుతుంది. ఒకవేళ 530కి.మీ.ల ఎత్తులోనే ఉంటే కింది కక్ష్యలకు వచ్చి పడిపోవడానికి దశాబ్దాల కాలం పడుతుంది. ఇప్పుడు కిందిస్థాయిలోనే ఉంది కనుక కేవలం రెండునెలల్లో పడిపోతుంది.

పీఎస్ఎల్‌వీ సి-56లోని కీలక భాగాలు, వ్యవస్థలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్(ఏటీఎల్) రూపొందించినవే కావడం విశేషం. ఈ విషయాన్ని ఆ సంస్థ వ్యవస్థాపకుడు పావులూరి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. పీఎస్ఎల్‌వీ సి-56 లాంఛ్ వెహికల్‌లో వాడిన నావిగేషన్ ఇంటర్‌ఫేస్ మాడ్యూళ్లు, ఇనెర్షియల్ సెన్సింగ్ యూనిట్లు, ఇంట్రా మాడ్యూల్ హార్నెస్, కంట్రోల్ ఎలక్ట్రానిక్స్, పైరో కంట్రోల్ సిస్టమ్స్, ట్రాకింగ్ ట్రాన్స్‌పాండర్, ఇంధన వ్యవస్థల రూపకల్పనలో తమ సంస్థ భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. ఇస్రో లాంఛ్ వెహికల్స్, శాటిలైట్లు, స్పేస్ క్రాఫ్ట్ పేలోడ్స్, గ్రౌండ్ సిస్టమ్స్‌ను తాము ఉత్పత్తి చేస్తున్నామన్నారు. పీఎస్ఎల్‌వీ సి%--%56తో కలిపి ఇప్పటి వరకు అయిదు పీఎస్ఎల్‌వీ మిషన్లలో అత్యంత కీలకమైన సబ్ అసెంబ్లీ ప్రక్రియను ఏటీఎల్ నిపుణులు చేపట్టినట్లు వివరించారు.

ఔటర్ చుట్టూ మెట్రో!

హైదరాబాద్: హైదరాబాద్ ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్) చుట్టూ మెట్రో రైలు మార్గాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మరో ఐదు కొత్త మెట్రో కారిడార్లు నెలకొల్పే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ భేటీలో 'మెట్రో' ప్రతిపాదనలపై చర్చించి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపే అవకాశముంది.

మెట్రో ప్రాజెక్టు విస్తరణ రెండో దశలో భాగంగా బీహెచ్ఈఎల్ నుంచి లక్డీకాపూల్ వరకు, నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు కొత్త లైన్ల నిర్మాణానికి కూడా కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నగరంలో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోవడం ప్రభుత్వంపై విమర్శలకు దారితీసింది. దీనికి పరిష్కారంగానే మెట్రో ప్రాజెక్టుల విస్తరణ, కొత్త కారిడార్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. వీటితో పాటు మొత్తం 22 అంశాలతో కూడిన ఎజెండాపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనుంది.

కేంద్ర చట్టం అమలుకు వీలుగా..

మానవ ఆరోగ్యానికి సంబంధించిన ఎలాంటి చికిత్సల (ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్‌లలో అందుబాటులో ఉండే వాటితో పాటు లేజర్ ట్రీట్‌మెంట్, కట్లు లాంటి అన్నిరకాల చికిత్సలకు) కోసమైనా ఏర్పాటు చేసే వైద్య కేంద్రాలపై రాష్ట్ర ప్రభుత్వానికి నియంత్రణ కల్పించే విధంగా ఇప్పటికే చట్టం అమల్లో ఉంది. అయితే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించిన చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు గాను ఇప్పటికే అమల్లో ఉన్న తెలంగాణ అలోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిబ్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్ -2002 (యాక్ట్ 13 ఆఫ్ 2002) బిల్లును రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

దీనిపై కేబినెట్ సోమవారం నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు హైదరాబాద్ చుట్టూ ఏర్పాటు చేసిన నాలుగు టిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులకు స్వయం ప్రతిపత్తి కల్పించే తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్-2022 బిల్లును కూడా మంత్రివర్గం చర్చించి ఆమోదించనుంది. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. కాగా నిమ్స్ ఆసుపత్రి విస్తరణ అంచనా వ్యయాన్ని రూ.1,571 కోట్ల నుంచి రూ.1,698 కోట్లకు పెంచే ప్రతిపాదనలపై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఉద్యోగుల కోసం పీఆర్సీ, ఇతర అంశాలు..

నగర శివార్లలోని బుద్వేల్‌లో ఉన్న దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెచ్ఎండీఏ ద్వారా వేలం వేసే ప్రతిపాదనలపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. మహబూబాబాద్ జిల్లా మల్యాలలో కొత్త ఉద్యాన కళాశాల ఏర్పాటు, వరంగల్ నగర శివారులోని మామునూరు ఎయిర్‌పోర్టులో టెర్మినల్ భవనం, ప్రస్తుత రన్‌వే విస్తరణకు గాను అవసరమైన భూసేకరణ, కొత్త మండలాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల ఏర్పాటు, అనాథల సంక్షేమం కోసం రూపొందించిన కొత్త విధానంపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే సింగరేణి కాలరీస్ సంస్థకు బంజారాహిల్స్‌లోని ఎన్‌బీటీ నగర్‌లో వెయ్యి చదరపు గజాల ప్రభుత్వ భూమిని మార్కెట్ ధరకు విక్రయించే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఎజెండాలో చేర్చారు.

బీజేపీకి రాం రాం!

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానిస్తున్నారు. "పార్టీలో సమన్వయం లేదు. ఉద్యమ ఆకాంక్షలు బీజేపీకే సాధ్యమవుతాయని, కేసీఆర్‌ను ఢీకొట్టేది బీజేపీయేనని నమ్మి పార్టీలోకి వచ్చాం. కానీ, జరుగుతున్నది మరొకటి. ఇక లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయాలని ప్రజలేమీ అడగలేదు. కానీ, లిక్కర్ స్కాంలో కవిత ఉన్నారంటూ పార్టీ జాతీయ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఆమె జైలుకు వెళ్లడం ఖాయమంటూ రాష్ట్ర నాయకులు గొంతెత్తారు.ఆ తర్వాత అంతా సైలెంట్ అయిపోయారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎసకు ఏటీఎంగా మారిందని జాతీయ నేతలు ఎన్నోసార్లు విమర్శలు చేశారు. మరి ఆ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చింది, రుణాలు ఇప్పించింది.. కేంద్రం కాదా? బీఆర్ఎసతో అవగాహన ఉన్నట్టు జరుగుతున్న ప్రచారాన్ని బలపరిచేందుకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? ఇవే అంశాలపై పార్టీ క్యాడర్ మమ్మల్ని ప్రశ్నిస్తుంటే మేం సమాధానమే చెప్పలేకపోతున్నాం. అందుకే మా రాజకీయ భవిష్యత్తు కోసం ప్రత్యామ్నాయం చూసుకుంటున్నాం"అని సీనియర్ నేత ఒకరు చెప్పారు.

శ్రేణుల్లోనూ నిరాశ..

రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించాక కూడా బీజేపీ క్యాడర్‌లో నిరాశ, నిస్పృహలు పోలేదు. పక్షం రోజుల వ్యవధిలోనే ప్రధాని మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాష్ట్రంలో బహిరంగ సభలకు హాజరయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందంటూ ఆరోపణలు గుప్పించారు. అయినా క్యాడర్‌లో జోష్ రాలేదు. కర్ణాటక ఫలితాల షాక్, అధ్యక్ష మార్పుతో తలెత్తిన పరిణామాలతో పెను సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్ర బీజేపీని నైరాశ్యం వీడలేదు. ఓవైపు ప్రత్యర్థి పార్టీలు ఎన్నికలకు శరవేగంతో దూసుకుపోతుంటే, తాము మాత్రం ఎప్పుడు కోలుకుంటామా? అని ఆలోచించే దుస్థితిలో ఉన్నామని పార్టీ సీనియర్ నేత ఒకరు వాపోయారు. మరోవైపు రాష్ట్ర పార్టీకి జవసత్వాలు తెచ్చిన బండి సంజయ్‌ను తప్పించడం పొరపాటు నిర్ణయమన్న అభిప్రాయాల నేపథ్యంలో అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. సంజయ్‌ను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించి ప్రాధాన్యాన్ని పెంచింది. ఈ నిర్ణయంతో క్యాడర్‌లో అసంతృప్తి తగ్గుతుందని భావిస్తోంది.

రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించాక కూడా బీజేపీ క్యాడర్‌లో నిరాశ, నిస్పృహలు పోలేదు. పక్షం రోజుల వ్యవధిలోనే ప్రధాని మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాష్ట్రంలో బహిరంగ సభలకు హాజరయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందంటూ ఆరోపణలు గుప్పించారు. అయినా క్యాడర్‌లో జోష్ రాలేదు. కర్ణాటక ఫలితాల షాక్, అధ్యక్ష మార్పుతో తలెత్తిన పరిణామాలతో పెను సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్ర బీజేపీని నైరాశ్యం వీడలేదు. ఓవైపు ప్రత్యర్థి పార్టీలు ఎన్నికలకు శరవేగంతో దూసుకుపోతుంటే, తాము మాత్రం ఎప్పుడు కోలుకుంటామా? అని ఆలోచించే దుస్థితిలో ఉన్నామని పార్టీ సీనియర్ నేత ఒకరు వాపోయారు. మరోవైపు రాష్ట్ర పార్టీకి జవసత్వాలు తెచ్చిన బండి సంజయ్‌ను తప్పించడం పొరపాటు నిర్ణయమన్న అభిప్రాయాల నేపథ్యంలో అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. సంజయ్‌ను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించి ప్రాధాన్యాన్ని పెంచింది. ఈ నిర్ణయంతో క్యాడర్‌లో అసంతృప్తి తగ్గుతుందని భావిస్తోంది.

సీసీ కెమెరాలకు బ్లాక్ స్ప్రే చేసి.. గ్యాస్ కట్టర్‌తో తెరిచి..

ఏటీఎంలో రూ.23 లక్షలు చోరీ

నల్లగొండ జిల్లా అయిటిపాములలో ఘటన

కట్టంగూర్: గుర్తుతెలియని దుండగులు ఏటీఎం కేంద్రంలోకి చొ రబడి మెషీన్‌ను గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి రూ.23లక్షలు అపహరించుకుపోయారు. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం అయిటిపాములలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన వివరాలిలా.. ఎస్‌బీఐ బ్యాంకు పక్కనే ఉన్న ఏటీఎం గదిలో రెండు యంత్రాలు ఉన్నా యి. ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు తెల్లవారుజామున 2:30-3 గంటల సమయంలో ఏటీఎం కేంద్రం వద్దకు కారులో వచ్చారు. మొద టగా ఓ వ్యక్తి చేతులకు గ్లౌజ్‌లు, తలకు టోపి, ముఖానికి దస్తీ కట్టుకొని నేరుగా వెళ్లి బయట ఉన్న సీసీ కెమెరాతో పాటు లోపల ఉన్న సీసీ కెమెరాలకు బ్లాక్ స్ప్రే చేశాడు. వెంటనే బయటకు వెళ్లి మరో ఇద్దరితో కలసి కారులో నుంచి గ్యాస్‌కట్టర్‌ను తీసుకొచ్చాడు. ఒక వ్యక్తి గ్లాస్ బయట నిలబడి ఉండగా ఇద్దరు వ్యక్తులు గ్యాస్ కట్టర్‌తో ఏటీఎంను కట్‌చేసి అందులో ఉన్న రూ.23లక్షలను తీశారు. పక్కనే ఉన్న మరో ఏటీఎంను కూడా కట్ చేసే ప్రయత్నం చేసినప్పటికీ సాధ్యం కాకపోవడంతో వెళ్లిపోయారు. ఈ ముగ్గురితో పాటు ఓ వ్యక్తి రోడ్డుపై మారణాయుధాలతో ఉండగా ఇంకో వ్యక్తి కారులో ఉన్నట్లు తెలిసింది. దుండగులు చోరీకి పాల్పడే ముందు ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. కాగా రెండో ఏటీఎంలో ఉన్న రూ.40లక్షలు భద్రంగా ఉన్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. నల్లగొండ అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

హరియాణా గ్యాంగ్ పనేనా?

గత డిసెంబర్‌లో నల్లగొండ పట్టణంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో ఇదే తరహాలో హరియాణా గ్యాంగ్ చోరీకి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇక్కడ కూడా ఆ గ్యాంగ్ పనే అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

టమోటా ఎట్ రూ.150

బహిరంగ మార్కెట్‌లో చుక్కలనంటిన ధర

రైతుబజార్లలో కిలో రూ.146

సబ్సిడీ కౌంటర్ల ద్వారా అందించాలని వినియోగదారుల డిమాండ్

ఖమ్మం మార్కెట్, సమ సమాజం: గత కొంతకాలంగా వినియోగదారులకు చుక్కలు చేపిస్తున్న టమోటా ధర మరింత పైపైకి ఎగబాకింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లతో పాటు రైతు బజార్లలో టమోటా ధర మోత మోగిపోతోంది. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.150నుంచి రూ.160లకు అమ్ముతుండగా, రైతుబజార్లలో మాత్రం రూ.146ల బోర్డు ధరలు నిర్ణయించారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన కావడంతో పాటు పంట సాగు దశలో ఉండడంతో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక ధరలు రోజురోజుకూ పెరుగుతూ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఆగస్టులో టమోటా ధర మరిత పెరిగి డబుల్ సెంచరీ దాటే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు. అయితే సెప్టెంబర్‌లో ధరలు కొంత తగ్గే సూచనలు ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. మామూలు రోజుల్లో కిలో రూ.15నుంచి రూ.20లు పలికే ధరలు గత రెండు నెలలుగా రోజురోజుకూ పెరుగుతూ వినియోగదారులను బెంబేలెత్తిస్తున్నాయి. ప్రతి ఇంట్లోనూ, ఫంక్షన్లలోనూ టమోటా వినియోగం ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం టమోటా ధరలతో పాటుగా ఇతర కూరగాయల ధరలు సైతం పెరుగుతూ సామాన్యులను భయపెట్టిస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రభుత్వ రైతుబజార్లలో ధరల కంటే నగరంలో ఇతర ప్రాంతాలలో ఉన్న ప్రైవేటు మార్కెట్లు, వీధి వ్యాపారుల ప్రాంగణాలలో టమోటా ధరలు అధికంగా ఉన్నాయని వినియోగదారులు ఆగ్రహిస్తున్నారు. లోకల్ రైతుల టమోటా నిల్వలు లేక ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. టమోటాలను ఛత్తీసగఢ్, కర్ణాటక, ఏపీలోని అనంతపురం, చిత్తూరు జిల్లాలోని మదనపల్లితో పాటు రాష్ట్రంలోని ఇతర దూర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడంతో రవాణా చార్జీలు అధికంగా ఉండటంతో ధరలు మరింతగా పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

సబ్సిడీ కౌంటర్లు ఏర్పాటుచేయాలి

గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా టమోటా ఆల్ టైం రికార్డు ధరలు నమోదు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో సబ్సిడీ కౌంటర్లను ప్రారంభించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఏపీ, తమిళనాడు రాష్ట్రాలలో అమలు చేస్తున్న సబ్సిడీ కౌంటర్ల ద్వారా కిలో రూ.50లకు అందిస్తున్నట్లుగా మన రాష్ట్రంలో సైతం అమలు చేయాలని కోరుతున్నారు. కొంతమంది వినియోగదారులు పెరిగిన టమోటా ధరల వల్ల నెల రోజులుగా వంటకాలలో వాటిని అసలు వినియోగించడం లేదని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో సబ్సిడీ కౌంటర్ల ద్వారా టమోటాలను అందిచే ఏర్పాటు చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

రౌడీ చల్లమల్ల బెదిరింపులు

అసభ్య పదజాలం, బండ బూతులు ఆడియో లీక్...

- ఏ ల... కొడుకు రాయమన్నాడు రా అంటూ జర్నలిస్టు పై గుర్రు
- ఇలాంటి వారు ప్రజా సేవకు పనికొస్తారా అంటూ ప్రజల ఆగ్రహం
- కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకొని దళిత కార్యకర్తలను ఎగేసి జర్నలిస్టు పృద్వీరాజ్‌పై దాడి చేయించే కుట్రలు పన్నుతున్న చల్లమల్ల

- చల్లమల్ల బూతు పురానం
- నిఖార్సుగా వార్తలను రాసిన జర్నలిస్టులపై బెదిరింపులు
- చిన్న పత్రిక అంటూ అవహేళన
- 20 లక్షలు డిమాండ్ చేశాడంటూ ఆరోపణ
- ఖండించిన ఎడిటర్ పృద్వీరాజ్

హైదరాబాద్, జూలై 30 (సమసమాజం) :

ప్రజా సమస్యలు తెలవాలంటే ప్రజల ీనుంచి నాయకుడు పుట్టాలి. మనతోటి ండాలి. మనలో నుంచి పుట్టాలి. అప్పుడే జల సమస్యలు తెలుస్తాయి. కాని హఠాత్తు ా వెలసి ప్రజా జీవితంలోకి అడుగు పెడుతు న్నాను. ప్రజలకు సేవ చేసుకునేందుకు చ్చానని ప్రగల్భాలు పలుకుతున్నారు. సరి ఇలాంటి కోవకు చెందిన వారిలో ల్లమల్ల కృష్ణారెడ్డి ఒకరు. 'ఎన్నడు కానోనికి కాడి ఇస్తే ఎందులో పెట్టాలో తెలియక ందులో దూరిండన్న' సామెత సరిగ్గ రిపోతది ఈ నేతకు. పారాషూట్‌లా వాలి కాచక్‌న టీపీసిసి ప్రధాన కార్యదర్శి పదవిని సుకొని, మునుగోడు నియోజకవర్గ ంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అని సెల్ఫ్ డిక్లేర్ సుకుని మునుగోడు నియోజక వర్గంలో ర్యటనలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో వితాంతం కష్టపడి పనిచేసిన అనేక మంది నేతలు ఉండంగా ఇతని ఎలా తక్కువ సమయంలో ఉన్నత పదవులు వస్తాయి. పైగా నియోజకవర్గ ప్రజలకు ముక్కు మొకం తెలియని వారికి మునుగోడు టికెట్ కన్ఫమ్ అని ఎలా చెబుతారు. (వాస్తవానికి చెప్పిర్రో లేక సెల్ఫ్ డిక్లేర్ చేసుకుంటుండో తెలియదు). ఇదంతా కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారం సరే !. కాని ప్రాంతీయ పత్రికల పైన అజమాయిషీ చేస్తూ, డబ్బు ఉందనే అహంకారంతో అమ్మనా బూతులు తిడుతూ విరుచుకుపడుతున్న ఈ రాజకీయ నపుంసకు డిని ఏమనాలి. వివరాలలోకి వెళితే మును గోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డిపై శుక్రవారం సమసమాజం పత్రి కలో కథనం ప్రచురితమైంది. ఆ కథనాన్ని చూసి ఆగ్రహంతో ఊగిపోయి ఏ ల..కొడుకు రాయమన్నాడు రా అంటూ సమసమాజం దిన పత్రిక ఎడిటర్ పృద్వీరాజ్‌పై బూతుల పురాణం అందుకొని వ్యక్తిగతంగా దూషణలు చేశారు.

> సమసమాజం పత్రిక ఎడిటర్ 20 లక్షలు డిమాండ్ అవాస్తవం. చల్లమల్ల కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. నా పరువు, ప్రతిష్ఠకు భంగం కలిగించే అంశం. దీనిపై న్యాయ పోరాటం చేస్తాం.
>
> – పృద్వీరాజ్, సంపాదకులు

సంబంధిత ఆడియోను యూట్యూబ్ ఛానల్ 'సమసమాజం టీవి'లో వినవచ్చు.

ఖండించిన సమసమాజం పత్రిక ఎడిటర్ (జర్నలిస్టు) పృద్వీరాజ్

చిన్న పత్రికైనా, పెద్ద పత్రికైనా ఒకే నిబంధన ఉంటుందని, పెద్ద పేపర్ పెత్తందారులు నిర్మిస్తారని, ప్రాంతీయ పత్రికలను ప్రజా చైతన్యం కలవారు నిర్మిస్తారని ఎడిటర్ పృద్వీరాజ్ అన్నారు. అనగారిన వర్గాల్లో పుట్టి ఉండవచ్చు కాని, నీతితో బతకడం తెలుసు నని అన్నారు. ఎవరి మెప్పుకోసమో రాయాల్సిన అవసరం లేదని, ఎవరి ఎంగిలి కూడు తినాల్సిన పని లేదని అన్నారు. డబ్బు కంటే ఆత్మగౌరవం ముఖ్యమని, ఆత్మగౌరవం కోసం ఎంతవ రకైనా న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. ఉన్నది ఉన్నట్లుగా రాస్తే పెత్తందారులకు, గుత్తేదారు లకు గిట్టదని అందుకే మాపై, మా సంస్థపై ఇలాంటి పుకార్లు సృష్టిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అలా ంటి చిల్లర పనులు మాని తన హుందాతనాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రజాక్షేత్రంలో గడపాల నుకునే వారు ఆచీ తూచీ మాట్లాడటం నేర్చుకోవాలని అన్నారు. చట్టబద్ధంగా నిర్మాణం చేసిన సంస్థపై, యాజమాన్యాన్ని చిన్న చూపుతో దూషించడం, వ్యక్తిగతంగా టార్గెట్ చేసి తన అనుచరులతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.

మున్నేరు తగ్గుముఖం

వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి అజయ్‌కుమార్

ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశం

మొన్నటి వరకు ఖమ్మం వద్ద ఉధృతంగా ప్రవహించిన మున్నేరు క్రమంగా తగ్గుతూ వస్తున్నది. ప్రవాహం పూర్తిగా తగ్గుముఖం పట్టి ముంపు బాధితులకు ఊరటనిచ్చింది. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం ఉదయం నగరంలోని కాల్వొడ్డుకు చేరుకుని మున్నేటిని పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ ఉన్నారు.

ఖమ్మం, సమ సమాజం:

గొర్రెల పంపిణీ పథకం దేశవ్యాప్తం కావాలి

పాలమూరు, సమ సమాజం: తెలంగాణ పథకాలు భారతదేశమంతటా అమలు కావాలని సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని, గొర్రెల పంపిణీ పథకం దేశవ్యాప్తంగా అమలు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్‌నగర్ రూరల్, జైనల్లిపూర్, కోడూరు, మాచన్‌పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 18యూనిట్ల గొర్రెలను మంత్రి పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కురుమ, యా దవుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఉచిత గొర్రెల పంపిణీ పథకాన్ని దేశమంతటా అమలు చేసేందుకు సీఎం కేసీఆర్ ఆలోచిస్తున్నారని తెలి పారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉంటే ఓర్వలేని ప్రతిపక్ష నేతలు ఈ పథకాలను ఎలాగైనా రద్దు చేయాలని కుట్రతో విద్వేషాలు రాజేస్తున్నా రని మంత్రి విమర్శించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మునిసిపల్ చైర్మన్ కేసీ నరసింహులు, సింగిల్‌విండో చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పి.గిరిధర్‌రెడ్డి, సత్యం, ఏడీ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మొదట మన జిల్లాలోనే బసవ భవన్

కర్ణాటక, మహారాష్ట్ర భక్తులతో పాటు లింగాయత్‌లకు పవిత్రమైన అక్కమహాదేవి దేవాలయం గుహల వద్ద పర్యాటక అభివృద్ధి చేపడుతా మని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీని వాస్‌గౌడ్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్‌లో వీరశైవ లింగాయత్ వధూవరుల వివాహ పరిచయ వేదిక-2023లో మంత్రి పాల్గొని మ్యాట్రిమోని వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఇప్పటికే రూ.1.60కోట్లతో పర్యాటక శాఖ నిధులతో కృష్ణానది ఆనుకుని ఉన్న అక్కమహాదేవి గుహవద్ద మెట్టు, జెట్టి ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు. లింగాయత్‌లను ఓబీసీలో చేర్చేందుకు బీఆర్ఎస్ ఎంపీ బీ.బీ పాటిల్ ఆధ్వర్యంలో తీవ్రంగా ప్రయత్నిస్తున్నామ ని తెలిపారు. కార్యక్రమంలో జెపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ కె.ఎస్ రవికుమార్, వీరశై వ లింగాయత్ ప్రముఖులు వజ్రలింగం, శంకర్ లింగం, పోకల శివుడు, కొండా వీరన్న, నాగభూషణం, మహేశ్వరస్వామి, రమేష్ పాల్గొన్నారు.

మూడ్రోజులు మోస్తరు వానలు..

రేపు పలు జిల్లాల్లో భారీ వర్షాలు..!

హైదరాబాద్, రాష్ట్రంలో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకా శాలున్నాయని పేర్కొన్నది. ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. ఈ మేరకు ఎల్లో ఆలర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24 గంటల్లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడ్డా యి.

గోదావరి వరద దుస్థితికి మంత్రి అజయ్ నిర్లక్ష్యమే కారణం

భద్రాద్రి కొత్తగూడెం: సమ సమాజం:

భద్రాచలం వద్ద గోదావరి వరద దుస్థితికి మంత్రి అజయ్ అశ్రద్ధ నిర్లక్ష్యం కారణమని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గోదావరి వరదలపై మంత్రి రివ్యూ చేయలేదని.. ముఖ్యమంత్రి కూడా పాలన గాలికొదిలేశారని మండిపడ్డారు. కేసీఆర్‌కు బీఆర్ఎస్‌ను దేశమంతా విస్తరించాలనే రాజకీయ ఆలోచన తప్ప ప్రజా సమస్యలు పట్టింపు లేదన్నారు. కేసీఆర్ వాగ్దానం చేసిన వెయ్యి కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరకట్ట నిర్మాణం కోసం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా సీఎం కేసీఆర్ స్పందించలేదన్నారు. ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా వాని తప్పిదం వల్లే వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందన్నారు. రామాలయం వంద కోట్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలన గుర్తుచేయడం కోసమే ఎమ్మెల్యే పోదెం వీరయ్య పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి మహోగ్ర రూపం దాల్చింది. 55.10 అడుగుల వద్ద 15,40,412 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. గోదావరి వద్ద ప్రస్తుతం మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం

మిర్యాలగూడ టౌన్ : పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపు స్కూల్‌లో 'ఆర్టీసీ కార్మికుల స్థితిగతులు'పై ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కెవీ.రెడ్డి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా కాకుండా లాభనష్టాల ప్రతిపాదికన చూస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు ప్రధాన భూమికను పోషించారని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల పేస్కేల్‌కు సంబంధించిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ పరిరక్షణకు ఐక్య పోరా టాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యు డు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎండీ.సయీద్, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు లింగానాయక్, గోపి, ఎండీ.జావిద్ తదితరులున్నారు.

విజేత భారత్

బార్సిలోనా: స్పెయిన్ హాకీ సమాఖ్య శతాబ్ది ఉత్స వాలను పురస్కరించుకొని నిర్వహించిన మూడు దేశాల మహిళల టోర్నీలో భారత జట్టు విజేతగా నిలిచింది. డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరిగిన ఈ టోర్నీ లో భారత జట్టు రెండు మ్యాచ్‌ల్లో గెలిచి, రెండు మ్యాచ్‌లను 'డ్రా' చేసుకొని ఎనిమిది పాయింట్లతో అజేయంగా నిలిచి టైటిల్ సాధించింది. ఆదివారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 3–0తో స్పెయిన్‌పై గెలిచింది. భారత్ తరఫున వందన కటారియా (22వ ని.లో), మోనిక (48వ ని.లో), ఉదిత (58వ ని.లో) ఒక్కో గోల్ చేశారు.

పురుషుల జట్టుకు కాంస్యం

ఇదే టోర్నీ పురుషుల విభాగంలో భారత జట్టు కాంస్య పతకాన్ని దక్కించుకుంది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 2–1 గోల్స్ తేడాతో నెదర్లాండ్స్‌పై గెలిచింది. భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ సింగ్ (15వ ని.లో), దిల్‌ప్రీత్ సింగ్ (50వ ని.లో) ఒక్కో గోల్ చేయగా... నెదర్లాండ్స్ జట్టుకు థియరీ బ్రింక్‌మన్ (25వ ని.లో) ఏకైక గోల్ అందించాడు.

బ్రాడ్ బై బై

లండన్: ఇంగ్లండ్ సీనియర్ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు అల్విదా చెప్పాడు. ప్రస్తుతం ఆసీస్‌తో యాషెస్ ఐదో టెస్టు ఆడుతున్న బ్రాడ్.. ఈ మ్యాచ్ అనంతరం ఆటకు వీడ్కోలు పలుకనున్నట్లు ప్రకటించాడు. 2007 టీ20 ప్రపంచకప్‌లో భారత ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ధాటికి ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు సమర్పించుకున్న బ్రాడ్.. ఆ తర్వాతి కాలంలో గొప్ప బౌలర్‌గా ఎదిగాడు. ఇప్పటి వరకు 166 టెస్టులాడిన బ్రాడ్.. 600 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా ఇంగ్లండ్ తరఫున అత్యధిక టెస్టు వికెట్లు పడగొట్టిన రెండో బౌలర్‌గా నిలిచాడు. 121 వన్డేల్లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన బ్రాడ్.. 178 వికెట్లు పడగొట్టాడు. 56 టీ20ల్లో 65 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు.

డేవిడ్ వార్నర్ ప్రపంచ రికార్డు

ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. టెస్టుల్లో అత్యధిక సార్లు (25) 100 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాలు నెలకొల్పిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. యాషెస్ సిరీస్ 2023లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్ట్ నాలుగో రోజు ఆటలో ఉస్మాన్ ఖ్వాజాతో తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేయడంతో వార్నర్ ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో అతను జాక్ హబ్స్, గ్రేమ్ స్మిత్, అలిస్టర్ కుక్ (24)ల పేరిట సంయుక్తంగా ఉన్న రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో మైఖేల్ ఆథర్టన్ (23), వీరేంద్ర సెహ్వాగ్ (23) మూడో స్థానంలో ఉన్నారు. కాగా, యాషెస్ ఆఖరి టెస్ట్‌లో ఇంగ్లండ్ నిర్ధేశించిన 384 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆసీస్.. 38 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 135 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మొదలుకావడంతో అంపైర్లు మ్యాచ్‌కు నిలిపి వేశారు. ఆసీస్ గెలుపుకు ఇంకా 249 పరుగుల దూరంలో ఉంది. డేవిడ్ వార్నర్ (58), ఉస్మాన్ ఖ్వాజా (69) క్రీజ్‌లో ఉన్నారు.

2017-18 సిరీస్ తర్వాత తొలిసారి..

యాషెస్‌లో 2017–18 సిరీస్ తర్వాత తొలిసారి శతక భాగస్వామ్యం నమోదైంది. ఆ సీజన్‌లో ఆసీస్ ఓపెనింగ్ పెయిర్ వార్నర్–కెమరూన్ బాన్‌క్రాఫ్ట్ తొలి వికెట్‌కు 122 పరుగుల పార్ట్‌నర్‌షిప్ నమోదు చేయగా.. తాజాగా జరుగుతున్న మ్యాచ్‌లో వార్నర్–ఖ్వాజా జోడీ అజేయమైన 135 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేసింది.

ఏ వికెట్‌కైనా అత్యధిక సెంచరీ భాగస్వామ్యాలు నమోదు చేసిన నాలుగో ఆటగాడిగా..

యాషెస్‌లో ఏ వికెట్‌కైనా అత్యధిక సెంచరీ భాగస్వామ్యాలు నమోదు చేసిన జాబితాలో వార్నర్ నాలుగో స్థానానికి ఎగబాకాడు. యాషెస్‌లో వార్నర్ ఇప్పటివరకు 8 సెంచరీ పార్ట్‌నర్‌షిప్స్‌లో భాగమయ్యాడు. ఈ రికార్డుకు సంబంధించిన జాబితాలో జాక్ హబ్స్ (16) టాప్‌లో ఉండగా.. హెర్బర్ట్ సట్‌క్లిఫ్ (15), మార్క్ టేలర్ (10) రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. యాషెస్ ఐదో టెస్ట్ స్కోర్ వివరాలు (నాలుగో రోజు వర్షం అంతరాయం కలిగించే సమయానికి)

ఇంగ్లండ్: 283 & 395.. ఆసీస్: 295 & 135/0

CINEMA
MOVIE TIME



అందాలతో హుషారెక్కిస్తున్న శ్రద్ధాదాస్



అందాలతో కుర్రకారుకు ఊపిరాడనివ్వకుండా చేయడంలో శ్రద్ధా దాస్‌ది అందవేసిన చెయ్యి. ఎప్పుడు ఎలాంటి ఫోజులు సోషల్ మీడియాలో షేర్ చేసి ఆకట్టుకోవాలో ఈమెకు తెలిసినంతగా మరొకరికి తెలియకపోవచ్చు. ఎప్పటికప్పుడు తన అందచందాలతో మాయ చేసేస్తూ ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ బికినీలో దర్శనమిచ్చింది. అర్ధరాత్రి వేళ బికినీ వేసుకొని తాను స్విమ్మింగ్ పూల్ లో జలకాలాడుతున్న ఫోటోలను షేర్ చేసింది. నలుపు రంగు బికినీ చుట్టూ చీకటిలో ఆమె మాత్రం చందమామలా కనిపిస్తోంది. ఒక ఫోటోలో అయితే.. స్విమ్మింగ్ పూల్ ఒడ్డుపై నడుస్తూ కనిపించింది. ఆ ఫోటో చూస్తుంటే సాగరసంగమంలో కమల్ హాసన్ తకిటతదిమి పాట గుర్తుకు వస్తోంది.ఆ పాట సంగతి పక్కన పెడితే చీకటిలోనూ శ్రద్దా అందాలను శ్రద్ధగా చూడాలనిపించేలా ఉన్నాయి. తన థైస్ తో సహా సోకులన్నీ కనిపించేలా ఆమె విందు చేస్తుండేలా ఈ ఫోటోలు ఉండటం విశేషం.ఇప్పుడు ఈ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. హీరోయిన్ అవ్వాలనే ఆశతో ఆమె ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కానీ ఆ ఆశలు నెరవేరలేదు. చెప్పుకోవడానికి చాలా సినిమాలే చేసినా ఏదీ పెద్దగా ప్రాధాన్యత ఉన్న పాత్ర కాదు. ముఖ్యంగా సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలు చేసింది. 'సిద్దూ ఫ్రమ్ శ్రీకాకుళం' సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆ సినిమాలో ఆమె అందానికి అందరూ ఆకర్షితులయ్యారు.కానీ హీరోయిన్ ఛాన్స్ లు మాత్రం రాలేదు. ఆ సినిమా నుంచి ఆమెకు అన్నీ బోల్డ్ పాత్రలే దక్కాయి. ప్రభాస్ డార్లింగ్ అల్లు అర్జున్ ఆర్య2 వంటి చిత్రాల్లో మంచి పాత్రలే దక్కాయి. ఇటీవల రీసెంట్ ఏక్ మినీ కథ సినిమాలో ఓ ముఖ్యమైన పాత్రలో కనిపించారు. ఆ తర్వాత ఎలాంటి సినిమాల్లో కనిపించకపోవడం గమనార్హం. ప్రస్తుతం బుల్లితెరపై సందడి చేస్తోంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అలరిస్తూ ప్రముఖ టీవీ లో డ్యాన్స్ షోకి జడ్జ్ గా వ్యవహరిస్తున్నారు. ఆ షోకి ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలవడం విశేషం.

బన్నీ ఫన్నీ కామెంట్స్

నా గర్ల్‌ఫ్రెండ్ పేరు కూడా శృతినే

పుష్ప' సక్సెస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా క్రేజ్ సంపాదించుకున్నారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ప్రస్తుతం ఆ చిత్రానికి కొనసాగింపుగా తెరకెక్కుతున్న 'పుష్ప–2' చిత్రంతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చారు. 'ఆహా' ఓటీటీలో జరుగుతున్న తెలుగు ఇండియన్ ఐడల్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమానికి అల్లు అర్జున్ అతిథిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో శ్రుతీ నందూరి పాడిన పాటలను ఆస్వాదించిన బన్నీ ఆమె పేరుకు, తన వ్యక్తిగత జీవితానికి సంబంధముందన్నారు. తన ఫస్ట్ గర్ల్‌ఫ్రెండ్ పేరు శ్రుతీ అని వెల్లడించారు. సింగర్ శ్రుతి పాట పాడిన అనంతరం బన్నీ మాట్లాడుతూ.. 'నీ పేరు అంటే నాకు చాలా ఇష్టం. ఎందుకంటే నా ఫస్ట్ గర్ల్‌ఫ్రెండ్ పేరు కూడా శ్రుతినే' అంటూ సరదాగా చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ప్రోమో నెట్టింట వైరల్‌గా మారింది. 'మిమ్మల్ని, మీ భార్య స్నేహాని, పిల్లల్ని చూస్తే ముచ్చటేస్తుంది. మీ మధ్య మంచి బాండింగ్ ఉంది. మీ ఫ్యామిలీని చూసి చాలా నేర్చుకోవాలి' అని సింగర్ గీతామాధురి అనగా, ఈ శ్రుతీ ఎపిసోడ్ తర్వాత కూడా బాండింగ్ అలాగే ఉండాలని కోరుకుంటున్నా' అని బన్నీ చమత్కరించారు. మరి ఈ వీడియో చూసి స్నేహా ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి. అలాగే తన తండ్రి గురించి గొప్పగా మాట్లాడారు బన్నీ. ఒక్క మాటలో తన తండ్రి గురించి చెప్పాలంటే 'నాకు దేవుడు ఎలా ఉంటాడో తెలీదు కానీ.. నాకు కనిపిస్తూ, అన్ని ఇచ్చిన దేవుడు మా నాన్న' అని చెప్పుకొచ్చారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in